

# తల్లిలా తోడుంటాం

- చిన్న మధ్య పత్రికల సంక్షేమానికి అండగా ఉంటాం
- అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు ఘన సన్మానం
- సీఏ సర్టిఫికెట్ సమస్య పరిష్కారానికి కృషి
- మంత్రి, కమిషనర్లతో పాటు మీడియా అకాడమీ చైర్మన్ దృష్టికి మీ సమస్యలు తీసుకెళ్లాం : విరాహత్ అలీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** చిన్న, మధ్య తరహా పత్రికలు, మ్యాగజైన్స్ ఎడిటర్ల సంక్షేమం కోసం తమ యూనియన్ తల్లిలా అండగా మిగతా..2లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం 12, మే 2026


- గోదాముల నుంచే బల్క్ సరఫరా
- బెల్ట్ షాపులకు నేరుగా మద్యం తరలింపు!
- ఎంఆర్‌పీకి మించి దోపిడీ... సిండికేట్ చేతిలో వినియోగదారుల జేబు ఖాళీ!
- వైన్ షాపులు - బార్ అండ్ రెస్టారెంట్లు - బెల్ట్ షాపుల మధ్య గుట్టు ఒప్పందాలా?
- అక్రమ సంపాదనతో కార్లు, బంగ్లాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు?
- సిండికేట్‌కి అబ్కారీ అధికారుల అండదండలా?
- విజిలెన్స్, ఏసీబీ దాడులు జరగాలి



# మద్యం "సిండికేట్"!

**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత బ్యూరో:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బెల్ట్ షాపుల అక్రమ దందా రోజురోజుకూ విస్తరిస్తూ మద్యం మాఫియా కోరలు చాస్తోంది. కొత్తగూడెం టౌన్ , పాల్వంచ , సుజాతనగర్ , మండలాలోని ప్రతి గ్రామం, కాలనీ, బస్తీ అనే తేడా లేకుండా గల్లీ గల్లీలో అక్రమంగా మద్యం విక్రయాలు సాగుతుండగా, సంబంధిత అబ్కారీ శాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర స్థాయిలో వినిపిస్తున్నాయి. కొత్తగూడెం పట్టణంలోని ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు.ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతూ కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ డబ్బాలు, చివరకు ఇళ్ల నుంచే మద్యం అమ్మకాలు బహిరంగంగా కొనసాగుతున్నాయి. రాత్రింబవళ్లు మద్యం అందుబాటులో ఉండటంతో యువత మత్తుకు బానిసవుతుండగా, మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



### గోదాముల నుంచే " బల్క్"గా మద్యం తరలింపు?

వైన్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు మద్యం చేరడం కొత్త విషయం కాదని, అయితే ఇప్పుడు పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. గోదాముల నుంచే భారీ మొత్తాల్లో మద్యం బాటిళ్లు నేరుగా బెల్ట్ షాపుల నిర్వాహకులకు చేరుతున్నాయని విశ్వసనీయ సమాచారం వెలుగులోకి వస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిటైల్ విక్రయాల కోసం మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ, బల్క్ సరఫరాలు ఎలా జరుగుతున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ మొత్తం మిగతా..2లో

# ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

- కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**

ధాన్యం కేటాయించిన రైస్ మిల్లులలో దిగుమతి ప్రక్రియ వేగవంతం చేసి కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, రైస్ మిల్లర్స్, ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ





సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అన్నారు. తద్వారా కొనుగోలు రవాణా ప్రక్రియలో మరింత వేగం పెరుగుతుందని తెలిపారు. అధికారులు, మిల్లర్లు, రవాణాదారుల సమన్వయంతోనే కొనుగోళ్ల ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తి చేయగలమని అన్నారు. కొనుగోళ్ల ప్రక్రియ వేగానికి మిల్లర్లు సాధ్యమైన మేర ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు మిగతా..2లో

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:**

ప్రజావాణిలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులు పెండింగ్లో ఉంచకుండా, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియతో కలిసి అర్జిదారుల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను పరిశీలించి, వాటి మిగతా..2లో



# నీటి సంరక్షణ అవశ్యం

- జల్ సంచయ్ జన బాగీదారి"
- కలెక్టర్ చంద్ర శేఖర్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి:**

నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రతి వర్షపు నీటి చుక్కను సంరక్షించుకోవాలని అన్నారు. "జల్ సంచయ్ జన బాగిదారి" కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి జిల్లా గ్రామీణ మిగతా..2లో



# మద్యం "సిండికేట్"!

మొదటి పేజీ తరువాయి..

వ్యవహారం స్థానిక అబ్కారీ శాఖ కనుసన్నల్లోనే సాగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కో వైన్ షాపు నుంచి నెలవారీగా "ఫిక్స్‌డ్ అమౌంట్" రూపంలో మామూళ్లు వసూలు అందుతున్నాయనే ప్రచారం జిల్లాలో చర్చనీయాంశమైంది. బార్ అండ్ రెస్టారెంట్ల నుంచి వేరుగా భారీ మొత్తాలు అందుతున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

### ప్రభుత్వ జీతం కంటే మామూళ్లే ఎక్కువా?

ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేయాల్సిన కొందరు అధికారులు అక్రమ దందాలకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర స్థాయిలో వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చే నెల జీతాల కంటే మద్యం సిండికేట్ నుంచి వచ్చే మామూళ్లు లక్షల్లో ఉంటున్నాయనే ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి. వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు, బెల్ట్ షాపుల మధ్య ఏర్పడిన సిండికేట్ ద్వారా కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయన్న చర్చ బహిరంగంగా సాగుతోంది.

### ఎంఆర్‌పీపై అదనపు దోపిడీ

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధికంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని మద్యం వినియోగదారులు వాపోతున్నారు. ఉదాహరణకు ప్రభుత్వం రూ.180గా నిర్ణయించిన బీరు బాటిల్‌ను ముందుగా సిండికేట్ నిర్వాహకులు రూ.210కు బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారని, అక్కడి నుంచి వినియోగదారులకు రూ.250 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఒక్కో బాటిల్‌పై రూ.70 వరకు అదనపు భారం పడుతుండటంతో నెలకు లక్షల రూపాయల అక్రమ లాభాలు ఆర్జిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పట్టుబడిన మద్యం మళ్లీ విక్రయమా?

దాడుల సమయంలో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను కూడా తిరిగి వైన్ షాపులకే ఎమ్మార్పీ ధరలకు విక్రయించి కొందరు అధికారులు సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. అధికారికంగా ధ్వంసం చేయాల్సిన మద్యం మళ్లీ మార్కెట్‌లోకి ఎలా వస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### రెండు బార్ యజమానుల చుట్టూ తిరుగుతున్న అనుమానాలు

కొత్తగూడెంలోని రెండు ప్రముఖ బార్ అండ్ రెస్టారెంట్ల యజమానుల ఆధ్వర్యంలోనే ఈ మొత్తం సిండికేట్ నడుస్తోందన్న ప్రచారం బలంగా సాగుతోంది. వారి కనుసన్నల్లోనే బెల్ట్ షాపుల నెట్‌వర్క్ విస్తరించిందని, అక్రమ సంపాదనతో కార్లు, బంగ్లాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో పెట్టుబడులు పెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోందని స్థానికులు మండిపడుతున్నారు.

### విజిలెన్స్ - ఏసీబీ రంగంలోకి దిగుతాయా?

జిల్లాలో జరుగుతున్న ఈ అక్రమ మద్యం దందాపై విజిలెన్స్, ఏసీబీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బెల్ట్ షాపులను ప్రత్యక్షంగా ప్రోత్సహిస్తున్న అధికారుల ఆస్తులపై దర్యాప్తు జరిపి అక్రమ సంపాదన వెలికితీయాలని కోరుతున్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయకపోతే మహిళా సంఘాలు, ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.



# ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

చేయాలన్నారు. మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. రానున్న రెండు వారాల్లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించాల్సి ఉంటుందని, అందుకు తగిన రీతిలో అందరూ సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ మహేశ్వర్, పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, డిఆర్ డిఓ శ్రీధర్, డిసిఓ రామానుజాచారి, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి..

పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు భరోసా ఇచ్చారు. కలెక్టర్ ప్రజావాణి నుండి వెబెక్స్ ద్వారా మహబూబ్ నగర్ రూరల్, రాజాపూర్ మండల తహశీల్దార్లకు, యం.పి.డి.ఓలు, యం. పి .ఓ.లకు భూ సర్వే, భూ ఆక్రమణ, ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సమస్యలకు సంబంధించిన పిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున వాటిని క్షేత్ర స్థాయిలో పర్యటించి విచారణ జరిపి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణికి జిల్లా అధికారులు ఖచ్చితంగా హాజరు కావాలని అన్నారు.

అలాగే డివిజన్ లెవెల్ అధికారులు, డివిజన్ స్థాయి, మండల లెవెల్ అధికారులు మండల స్థాయి ప్రజావాణికి కచ్చితంగా హాజరు కావాలని అన్నారు. ప్రజావాణిలో పంచాయతీరాజ్, మున్సిపల్, ఎక్సైజ్, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, జిల్లా సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, రోడ్లు రవాణా, బ్యాంకింగ్, పోలీస్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 114 వినతులను అధికారులు నమోదు చేసుకున్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, సియం ప్రజావాణి, కలెక్టర్ ప్రజావాణి పెండింగ్ పిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ పెండింగ్ ఫైళ్ళ మీద ప్రత్యేక దృష్టి సారించారు అని అన్నారు. అధికారులు వారి పరిధిలోని పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

కోర్టు కేసులకు సంబంధించిన ఫైళ్లను జిల్లా న్యాయ శాఖ అధికారులతో సంప్రదించి వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని, లేని పక్షంలో అధికారులు తీవ్రమయిన సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ రామ్ రెడ్డి, జడ్ పిసిఇ.ఓ , ఇంచార్జి డిపిఓ వెంకట్ రెడ్డి, డిఆర్ డిఓ నరసింహులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# నీటి సంరక్షణ అవశ్యం

మొదటి పేజీ తరువాయి..

అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని సోమవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి జండా ఊపి ప్రారంభించారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జల సంరక్షణపై ప్రజలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు.

ప్రజలలో ఈ విషయమై అవగాహన కల్పించేందుకు గాను ఏర్పాటు చేసిన ప్రచార వాహనం జిల్లాలోని అన్ని గ్రామాలను సందర్శిస్తుందని, తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారుల ద్వారా నీటి సంరక్షణ, నీటి పొదుపు, ఉన్న నీటి వనరులను ఎలా వినియోగించుకోవాలో వాటికి సంబంధించిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా కమ్యూనిటీ సోక్ పిట్లు, వ్యక్తిగత సోక్ పిట్లు, నీటిని వృద్ధిపరిచేందుకు తోడ్పడే ఫామ్ పాండ్స్ ,నీటి సంరక్షణ కట్టడాలపై ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి వనరులను సంరక్షించుకోవాలని, నీటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని, నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై సహకరించాలని కోరారు.

నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్షపు నీటిని సంరక్షించుకోవడం చాలా ముఖ్యమని, నీటిని పొదుపుగా వాడుకుంటే వచ్చే తరాల వారికి నీటి కొరత లేకుండా చూడవచ్చని, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని, భావి తరాలను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇల్లు నిర్మించుకునే వారికి తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకునేలా చూస్తామని, నీటి సంరక్షణ చర్యలపై కార్పొరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు,స్థానిక కార్పొరేటర్ వున్న జ్ఞానేశ్వరి,కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, డిఆర్డిఏ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తల్లిలా తోడుంటాం

మొదటి పేజీ తరువాయి..

ఉంటుందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ పేర్కొన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీలకు చిన్న, మధ్య తరహా పత్రికల నుంచి సభ్యులుగా నియమితులైన వారిని తెలంగాణ స్మాల్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు యూసుఫ్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విరాహత్ అలీ మాట్లాడుతూ చిన్న పత్రికల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. చిన్న మధ్య తరహా ప్రతికల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ ముకుంద్ రెడ్డిలతో పాటు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన వివరించారు. అక్రిడిటేషన్ల జారీలో ఇబ్బందిగా మారిన సీఏ సర్టిఫికెట్ నిబంధనపై సమాచార శాఖ కమిషనర్‌తో చర్చించామని, త్వరలోనే ఈ సమస్య







తొలిగిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్, ప్రతినెలా జారీ చేసే ప్రకటనల విషయంలో సమాచార శాఖ మంత్రి, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేద్దామని విరాహత్ అలీ అన్నారు. కమిటీ సభ్యులుగా ఎంపికైన వారు క్షేత్రస్థాయిలో పోరాడి అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు వచ్చేలా చూడాలని సూచించారు. పత్రికల ప్రకటనల పెండింగ్ బిల్లులు త్వరగా విడుదలయ్యేలా ప్రయత్నిస్తున్నామని, ఐకమత్యంతోనే హక్కులను సాధించుకోగలమని పిలుపునిచ్చారు. అనంతరం అక్రిడిటేషన్ కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 'ఉదయం' దినపత్రిక ఎడిటర్ అగస్టిన్ తిరిగి యూనియన్‌లో చేరగా, ఆయనను విరాహత్ అలీ సాదరంగా ఆహ్వానించి సభ్యత్వాన్ని ఇచ్చారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అశోక్, అక్షిత తెలుగు జాతీయ దిన పత్రిక చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల సమన్వయకర్త బాలరాజు నేతృత్వంలో జరిగిన ఈ సన్మాన సభలో టీయుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్, మధు గౌడ్, హెచ్‌యూజే అధ్యక్షుడు ఎస్. శంకర్, చిన్న పత్రికల సంఘం కోశాధికారి ఆజంఖాన్, రాజిరెడ్డి, దయానంద్, అల్వాల్ హన్మంతు, ఎస్ఎస్ కె హుస్సేన్, దైవాదీనం, బాలకృష్ణ, గోళ్ల రమేష్, అహమ్మద్, మక్బుల్ అహ్మద్, కే.శ్రీనివాస్, యాదయ్య, చంద్ర శేఖర్, ఆమన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలపై నిర్మించిన అక్రమ కట్టడాలను
# తొలగించాలని తీర్మానం

**నడిగూడెం, అక్షిత న్యూస్:** మండలంలోని రామాపురం గ్రామంలో డ్రైనేజీలపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని గ్రామ పాలక వర్గం నిర్ణయించింది. సోమవారం సర్పంచ్ వెంకట రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి నర్సింహారావు వెల్లడించారు. మురుగునీటి పారుదలకు ఆటంకం కలిగించే నిర్మాణాలను తక్షణమే తొలగిస్తామన్నారు. గ్రామా



భివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశం లో ఉప సర్పంచ్ మందుల నాగార్జున, వార్డు మెంబెర్స్ శ్రీను, భార్గవ్,వంశీ, గోపి, దీపిక, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో పాల్గొన్న మేయర్ మమత

**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:**
స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పి.జి అటానమస్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు కొనసాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే కార్యచరణలో భాగంగా విద్యాశాఖలోని డిగ్రీ) కళాశాలల్లో మే 11 నుండి మే 17 వరకు వారం రోజుల పాటు విద్యావారోత్సవాల నిర్వహణలో భాగంగా ఎన్టీఆర్ కళాశాలలో మొదటి రోజైన (మే.11) ప్రగతి ప్రణాళికాలో భాగంగా నగర మేయర్ మమత గారిచే కరపత్రాలు మరియు ప్లెక్సీ బ్యానర్ ఆవిష్కరణ అలాగే డిగ్రీ) చదువుతూనే పరిశ్రమలు, కార్పొరేట్ హాస్పిటల్స్ తో అవగాహన ఒప్పందంతో విద్యార్థులో డిగ్రీ) పూర్తయిన తర్వాత ప్లేస్మెంట్స్ కల్పించడం వంటి ఎమ్.ఓ.యూల విడుదల అలాగే విద్యార్థులు పుస్తకాలు కొనాలంటే చాలా ఖర్చవుతుంది కాబట్టి ఆ బుక్కు ఆన్లైన్లో లింక్ రూపకంగా ప్రిపేర్ చేయడం జరిగింది. కావున విద్యార్థినిలు ఏ బుక్కు కొనకుండా ఈ-రీసోర్స్ ద్వారా కావాల్సిన బుక్కు ఈ లింక్పై క్లిక్ చేసి కావాల్సిన బంక్కు ఓపెన్చేసి చదువుకోవచ్చు మన కళాశాలలో డిజిటల్ లైబ్రరీ ఉంది కాబట్టి ఈ అవకాశాన్ని విద్యార్థినిలు, అధ్యాపకులు కూడా తమ పరిశోధన జ్ఞానాన్ని పెంచుకోవచ్చని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అమీన ముంతాజ్ జహాన్ తెలిపారు ఇందుకు సంబంధించిన డిజిటల్ లింకులను మేయర్ గారిచే ఓపెన్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మమత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పరిపాలనా ప్రక్రియలను వేగవంతం



చేయడం, పెండింగ్లో ఉన్న ఫైళ్లను పరిష్కరించడం అనేక విద్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేయడం అనేది మీరందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఈ ప్రగతి ప్రణాళిక విజయవంతమవుతుందని తెలిపారు.

ఈకార్య క్ర మంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మా అనురాధ, కార్పోరేటర్ ఒమర్ కొత్వాల్, ఐ.క్యూ.ఏ.సి. కో. ఆర్డినేటర్ డాక్టర్. శ్రీదేవి, డాక్టర్. యం. ప్రవీణ్ కుమార్, డాక్టర్. హరిబాబు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.





# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### - ప్రజావాణిలో సబ్ కలెక్టర్ అజ్మీర్ సంకేత్ కుమార్

### ప్రజావాణి కార్యక్రమంలో ఐదు దరఖాస్తుల స్వీకరణ, త్వరిత పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

**నిర్మల్, అక్షిత బ్యూరో:**
ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భైంసా డివిజన్ సబ్ కలెక్టర్ అజ్మీర్ సంకేత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆయన స్వయంగా హాజరై ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా మొత్తం ఐదు దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను పరిశీలించిన సబ్ కలెక్టర్, ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వినతులపై నిర్లక్ష్యం ప్రదర్శించకుండా



నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు.


ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు సేవ చేయడం
# అందరి బాధ్యత

### - మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** దివ్యాంగులకు సేవ చేయడం అందరి బాధ్యత అని నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ భవిత కేంద్రంలో సోమవారం సమగ్రశిక్ష, అలింకో ఆధ్వర్యంలో దివ్యాంగ బాల బాలికల కార్యక్రమము నిర్వహించారు. గత నవంబరులో గుర్తించిన 120 మంది దివ్యాంగులకు అవసరమైన ట్రైసైకిళ్లు రోలేటరులు, వినికిడి యంత్రాలు, టి.ఎల్.ఎమ్ కిట్టు, వీల్ చైర్ వంటి ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం అందరి బాధ్యతని, వీరికి సంబంధించిన అలవెన్సులు సౌకర్యాలను సకాలంలో అందేటట్లు చూడాలని అధికారులకు సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 20 లక్షల విలువ ఉపకరణాలు ఈరోజు పంపిణీ చేయడం జరిగిందని, దివ్యాంగులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్, విద్యాశాఖ అధికారి అశ్విని తానాజీ వాంక్డే మాట్లాడుతూ ప్రతి దివ్యాంగ విద్యార్థికి తప్పనిసరిగా సౌకర్యాలు అందజేయాలని ఎవరిని విస్మరించకూడదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సరస్వతి, జిల్లా విద్యా శాఖ ఎడి శ్రీ రామ్ మొండయ్యా, కరీంనగర్ మండల విద్యాశాఖ అధికారి భద్రయ్యా, కోఆర్డినేటర్ డి.శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ, ఐ.ఇ.ఆర్.పి లు, తల్లిదండ్రులు,దివ్యాంగ పిల్లలు పాల్గొన్నారు.



# లాడ్జీలు, హోటళ్లలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

### నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: డీఎస్పీ శ్రీనివాస్

**నిర్మల్, అక్షిత బ్యూరో:** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణలో భాగంగా నిర్మల్ పట్టణ పరిధిలోని లాడ్జీలు, హోటళ్లలో పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా లాడ్జీలు, హోటళ్ల నిర్వాహకులకు పోలీసులు పలు కీలక సూచనలు చేశారు. బసకు వచ్చే ప్రతి వ్యక్తి పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు ఆధార్ వంటి గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచిం



చారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. హోటళ్లు, లాడ్జీల్లో మద్యం సేవించడం, పేకాట నిర్వహించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వరాదని హెచ్చరించారు. మైనర్ బాలికలు లేదా అనుమానాస్పద పరిస్థితుల్లో వచ్చిన వ్యక్తుల వివరాలను తప్పనిసరిగా ధృవీకరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే లాడ్జీ, హోటల్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో పట్టణ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగానికి అండగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర

### వేంసూరు మండలం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వ వైఫల్యాలపై ఆగ్రహం



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మర్లపాడు, కల్లూరు గూడెం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతూ రైతులను ప్రభుత్వం ఆగం చేస్తోందని ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ జోక్యం పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.గన్ని బ్యాగులు సరఫరా చేయడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ రైతుల బాధలు పట్టించుకోవడం లేదన్నారు. మొక్కజొన్న కొనుగోళ్లు సక్రమంగా జరగక రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో హమాలీ కూలీలను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిఆర్ ఎస్ పార్టీ పాలనలో కరోనా ఇబ్బందులు ఉన్నా కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గింజ కొనుగోలు చేసిరైతులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతోందని విమర్శించారు.రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీకేఎం డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు

### ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులను చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు సహకరించండి

**వరంగల్, అక్షిత బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కాలేజియేట్ ఎడ్యుకేషన్




ఆదేశానుసారం సికేఎం ప్రభుత్వ కళాశాలలో ఏడు రోజుల విద్యా వారోత్సవాల సందర్భంగా కార్యాచరణ ప్రణాళిక ను స్థానిక మాజీ కార్పొరేటర్లు బస్వరాజు కుమార్ స్వామి, కావటి కవిత, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే ధర్మారెడ్డి ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో ఈ కార్యాచరణ ప్రణాళిక బ్రోచర్ ఫ్లెక్సీ విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా గవర్నమెంట్ కళాశాలలను బలోపేతం చేయాలని ఇంటర్మీడియట్ అయిపోయినటు వంటి విద్యార్థులు కచ్చితంగా గవర్నమెంట్ కళాశాలలో చేరాలని అందుకు ఇక్కడికి వచ్చినటువంటి ప్రజాప్రతినిధులు, ప్రముఖుల అందరికీ విద్యార్థులను తమ కళాశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

కళాశాలలో చేరేటువంటి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఈ సంవత్సరంలో ఏ ఈ డి పి కోర్సులలో భాగంగా బిఎస్సి డైరీ,పౌల్ట్రీ మేనేజ్మెంట్ బీకాంలో హ్యూమన్ రిసోర్స్ ఆపరేషన్ అనే కొత్త కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఈ కోర్సుల వల్ల విద్యార్థులు చదువుతోపాటు మూడవ సంవత్సరంలోనే గవర్నమెంట్ నుంచి స్టయిఫండ్ లభించేటువంటి ఈ కోర్సుల్లో చేరాలని కోరారు. ఈనెల 11 నుంచి 17 తేదీ వరకు జరిగే విద్యావారోత్సవాలను నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ విజయపాల్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, డాక్టర్ ఆయేషా, అనిల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ మున్సిపాలిటీలో జనగణన

### - 2026 తొలి దశ కార్యక్రమం అధికారికంగా ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం వైస్ చైర్మన్ షేక్ రహీం పాష

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ నియోజక వర్గంలో జనగణన తొలి దశలో భాగంగా హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. ఈసారి జనగణన ప్రక్రియను డిజిటల్ విధానంలో నిర్వహిస్తూ, స్వీయ గణన సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు. సమగ్ర, ఖచ్చితమైన సమాచారం సేకరణకు ప్రజల సహకారం అవసరమని అధికారులు పేర్కొన్నారు. జనగణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఈనెల 20వ తేదీన తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధానకార్యదర్శి చెక్క వెంకటేష్

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో ఈనెల 20వ తేదీన జరిగే జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయడానికి రామన్నపేట మండల పరిధిలో సిరిపురం గ్రామంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న బాగోతం,సింధు,



యక్షగానం,పల్లె సుద్దులు, బుర్రకథలు,డప్పు,డోలు,ఒగ్గు డోలు, కోలాట భజన, గంగిరెద్దులు, పంబాల,సర్కార్ జానపద బుడు బుడకల, బుడిగెజంగాల కళాకారులు,కాకిపడెగల కళా బృందాలను ఒకే వేదిక మీదకు తెచ్చే చిరు ప్రయత్నం చేస్తున్నామని,తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు గోసి,గొంగడి కాలి గజ్జెలతో తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులు ధూమ్ ధామ్ ఆటపాటతో పాటు వివిధ కళారూపాలతో ప్రజలను చైతన్యపరిచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.భజన భాగవత కళాకారుల రామన్నపేట నూతన కమిటీ అధ్యక్షుడిగా కంకల మల్లయ్య ఉపాధ్యక్షులుగా కళ్లెం యాదగిరి లను నియమించడం జరిగింది. సిరిపురం గ్రామకమిటీ నూతన అధ్యక్షులుగా బల్గూరి రవి, ఉపాధ్యక్షులు బల్గూరి రమేష్,మామిడి రామచంద్రం,ప్రధాన కార్యదర్శి కొంగరి జంగయ్య,సహాయ కార్యదర్శి మోటి మల్లేశం, కోశాధిపతి చేపూరి సత్యనారాయణ,గౌరవాధ్యక్షులు వడ్డేపల్లి విఠలయ్య,కమిటీ సభ్యులు కంకల మల్లయ్య, రామోజు నరసింహ చారి,గోదాల సుధాకర్ రెడ్డి,తుంగ మార్కయ్య, గాదె రామచంద్రం లను నియమించడం జరిగింది.

## వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాష

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ యొక్క వేసవికాలంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాలలో నైపుణ్యతను కల్పించడానికి వేసవి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా నేడు కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ హై స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాలలలో ఈ యొక్క కార్యక్రమాలను కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీంపాష ప్రారంభించరు. ఈ సందర్భంగా ఈ వేసవి శిక్షణ శిబిరాల గురించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేస్తున్నటువంటి ఈ కార్యక్రమాలను కొల్లాపూర్ మున్సిపాలిలో పరిధిలో విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం




చేసుకోవాలని తెలియజేసరు అదేవిధంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ శిక్షణ శిబిరాలకు తమ పిల్లలను పంపించాలని కోరరు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల విద్యాధికారి ఇమాన్యుల్, కొల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు పసుల సుజాత అన్వర్ కర్నే శివ గాంధీ హై స్కూల్ హెడ్మాస్టర్ బంగారు శోభారాణి కస్తూర్బా ఎస్ ఓ నారాయణమ్మ కళాశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY
మంగళవారం 12, మే 2026

## కరీంనగర్ పాత్రికేయులు అనిల్ కుమార్‌కు
# ఉత్తమ జాతీయ జర్నలిస్ట్ అవార్డు

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** పత్రికారంగంలో విశిష్ట సేవలు అందించిన కరీంనగర్ తెలుగు వార్త బ్యూరో అనిల్ కుమార్‌కు "ఉత్తమ జాతీయ జర్నలిస్టు అవార్డు" లభించింది. దేశవ్యాప్తంగా సామాజిక సమస్యలు, ప్రజా అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన చేసిన విశ్లేషణాత్మక కథనాలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.



పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు అనిల్ కుమార్‌ను అభినందించారు. నిజాయితీతో కూడిన వార్తా రచన, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. ప్రజలకు నిష్పక్షపాత సమాచారాన్ని అందించడం జర్నలిస్టుల ప్రధాన ధ్యేయమని తెలిపారు. తనకు సహకరించిన సహచరులు, కుటుంబ సభ్యులు, పాఠకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ పేదల జీవనోపాధికి ఉపాధి హామీ పథకం ఎంతో కీలకం

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బి కె ఎమ్ యు )**

**రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య**

**పెద్ద అడిశర్లపల్లి (గుడిపల్లి ), అక్షిత ప్రతినిధి:** నల్గొండ జిల్లా గుడిపల్లి మండలం గన్‌పల్లి గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బి కె ఎమ్ యు) రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్న ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనోపాధికి ఉపాధి హామీ పథకం ఎంతో కీలకమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి




హామీ పథకానికి సరిపడా నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పనిదినాలు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో కూలీలకు కనీసం 200 రోజుల పని కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని, కూలీలకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న వి.బి.జి రాంజీ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే ఎలాంటి చర్యలనైనా వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ఉపాధి హామీ కూలీలకు పని చేసిన వెంటనే వేతనాలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వేసవి కాలంలో పని చేసే కూలీలకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో పేదల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమావత్ రామ్‌చందు, ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య, రావుల అంజయ్య, పెరిక విజయ్ కుమార్, కలకొండ రామచంద్రం, గోలి బిక్షం, మాసారం శ్రీను, కలకొండ బన్నీ, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ కాదు భంగి సంజయ్

**సనాతన ధర్మం అని నీతులు వల్లించే సంజయ్ నీ కొడుకును శిక్షించు**

**మైనర్ బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి**

**బి.జె.పి పార్టీది,కాంగ్రెస్ పార్టీది చీకటి స్నేహం**

**జిల్లా మాజీ అధ్యక్షులు గట్టు యాదవ్**

**వనపర్తి అక్షిత ప్రతినిధి:** బండి సంజయ్ కాదు భంగి సంజయ్ అని, సనాతన ధర్మం అని నీతులు వల్లించే సంజయ్ నీ కొడుకును శిక్షించు అని బిఆరెస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మండిపడ్డారు. సోమవారం మైనర్ బాలికపై అత్యాచారం చేసిన బండి సాయి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బి.ఆర్.ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ పదవిలో ఉంటూ నిత్యం సనాతన ధర్మం రక్షణ భేటీ బచావో భేటీ పడావ్ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పే బండి సంజయ్ వెంటనే తన కొడుకు బండి భగీరత్ ను అరెస్టు చేయించి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. కె.టి.ఆర్ మీద డ్రగ్స్ ఆరోపణలు చేయడం నిరూపించలేకపోవడం నీ అసమర్థత అని దుయ్యబట్టారు. సంజయ్ నీలాగా నీ కొడుకు కూడా తంబాకు, డ్రగ్స్ వాడి అసాంఘిక కార్యక్రమాలు చేస్తుంటే చర్యలు తీసుకోవా అని ప్రశ్నించారు. ఫోక్సో కేసు నమోదు చేసి 50గంటలు గడుస్తున్న నీ చీకటి మిత్రుడు రేవంత్ రెడ్డి సహకారంతో బాధితులను బెదిరిస్తూ కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్నావు అని దుయ్యబట్టారు. వెంటనే సాయి భగీరథ్ ను అరెస్టు చేయకపోతే బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమములో నందిమల్ల.అశోక్, కె.మాణిక్యం, గంధం. పరంజ్యోతి, రఘు వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్స్ మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్, బొబ్బిలి.ప్రేమ్ కుమార్, నీలస్వామి, హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, ధర్మా నాయక్, అస్లాం, కవితా నాయక్, ఇమ్రాన్, సూర్యవంశం.గిరి, ముని కుమార్, చిట్యాల.రాము, పోతులపల్లి.రాజు, సయ్యద్. జెమిల్ , నందిమల్ల. రమేష్, విష్ణు సాగర్, జె.శ్రీనివాసులు, చిలుక.సత్యం, మంద. రాము, నందిమల్ల.సుబ్బు, అనపటి.రాము తదితరులు పాల్గొన్నారు.

# భైంసాలో డాక్టర్ ప్రీతమ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఘన ప్రారంభం

**ముఖ్య అతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరు**

**ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయం**

**నిర్మల్ అక్షిత బ్యూరో:** భైంసా పట్టణంలోని గోకుల్ నగర్‌లో నూతనంగా నిర్మించిన డాక్టర్ ప్రీతమ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్



ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలు, ప్రత్యేక వైద్య విభాగాలు, రోగుల కోసం కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు మెరుగైన,




నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆధునిక సాంకేతికతతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆరోగ్య రంగంలో ఇటువంటి సేవా సంస్థలు ఏర్పడటం ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ ఎన్.ప్రీతం. డాక్టర్ ప్రత్యూషలను ఎమ్మెల్యే అభినందిస్తూ సేవా దృక్పథంతో ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తు ప్రముఖ వైద్యుడు డాక్టర్ దామోదర్ రెడ్డి, కౌన్సిలర్ చర్ల సుభాష్, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వైద్య సిబ్బంది, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

**బండి సంజయ్‌ని మంత్రి పదవినుండి తక్షణమే తొలగించాలి**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి ప్లే కార్డులతో నిరసన చేయడం జరిగింది. బీజేపీ నాయకులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఒక మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడడాన్ని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తీవ్రంగా ఖండించారు.

వెంటనే అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
మంగళవారం 12, మే 2026




# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు ప్రారంభం

### -సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన మినీ ఆడిటోరియం ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు సోమవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, సంగారెడ్డిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మే 11 నుంచి 17 వరకు నిర్వహించనున్న ఈ వారోత్సవాల్లో భాగంగా తొలి రోజు సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఆధునిక మినీ ఆడిటోరియాన్ని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ ప్రారంభించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అరుణ బాయి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా విద్యా సంస్థల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, మౌలిక వసతుల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తాను ఇదే కళాశాలలో విద్యనభ్యసించినందున కళాశాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నానని పేర్కొన్నారు. టీజీఐఐసీ ద్వారా కళాశాల హాస్టల్ నూతన భవన నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆడపిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థల అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, సీఎస్ఆర్ నిధులు అందిస్తున్న సంస్థల ప్రతి నిధులను అభినందించారు. అనంతరం విద్యార్థినుల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా ప్రముఖ సంస్థ 'మేజిక్ బస్'తో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థినులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అరుణ బాయి మాట్లాడుతూ విద్యార్థినుల సమగ్రాభివృద్ధి కోసం ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన అధ్యాపకుల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన విద్యార్థినులు ఈ అవకాశాలను వినియోగించుకొని ఉన్నత విద్యలో రాణించాలని పిలుపునిచ్చారు. సీఎస్ఆర్ పథకం కింద మినీ ఆడిటోరియం నిర్మాణానికి నిధులు సమకూర్చిన సంస్థకు కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హాస్టల్ భవన నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు చేసిన నిర్మల జగ్గారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామిరెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వరలక్ష్మి, కస్తూరి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు ముందుకు వచ్చిన సర్పంచ్

### కొనాయపల్లి అడవిలో నీటి తొట్లు ఏర్పాటు చేసిన సర్పంచి ధనలక్ష్మి రామకృష్ణ



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** కేశంపేట్ మండల పరిదిలోని కొనాయపల్లి గ్రామ పరిసర అడవుల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న వేళ, వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు గ్రామ సర్పంచ్ సొప్పరి ధనలక్ష్మి రామకృష్ణ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. అడవిలో సంచరించే నెమళ్లు, జింకలు, కుందేళ్లు, పక్షులు తదితర మూగజీవాలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గుర్తించిన సర్పంచ్, అటవీప్రాంతాల్లో పలుచోట్ల నీటి తొట్టెలను ఏర్పాటు చేసి నీటిని నింపించారు. ప్రస్తుతం మండుతున్న ఎండల కారణంగా చెరువులు, గుంతలు ఎండిపోవడంతో వన్యప్రాణులు గ్రామాల వైపు వస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో తీసుకున్న ఈ చర్య పర్యావరణ పరిరక్షణతో పాటు మూగజీవాల సంరక్షణకు ఆదర్శంగా నిలుస్తోందని గ్రామస్తులు అభినందించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ సొప్పరి ధనలక్ష్మి రామకృష్ణ మాట్లాడుతూ, "మానవులతో పాటు మూగజీవాల ప్రాణాలు కూడా సమానంగా విలువైనవే. వేసవిలో వన్యప్రాణులకు నీరు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండెమోని రాములు, రంగు శ్రీకాంత్, డిల్లీ చంద్రశేఖర్, కాకర్ల సునీల్, సోమరాజు మహేష్, రంగు రాకేష్, శాగంటి శ్రావణ్ కుమార్, బలరాజ్ తదితరులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.




# పేదింటి ఆడపడుచుల వివాహాలకు ప్రభుత్వ వరం

### షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"

### కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్య తరగతి వర్గాలకు కొండంత అండ

### షాద్ నగర్ టౌన్, ఫరూక్ నగర్ లో 198 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్య తరగతి వర్గాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంతో పాటు ఎంపీడీవో సమావేశ మందిరంలో వేరువేరుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. షాద్ నగర్ టౌన్ లో 64, ఫరూక్ నగర్ లో 134 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే శంకర్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్

కాంగ్రెస్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు రాజు నాయక్, ఎస్పీ శివ, గోపాల్, పెంటయ్య తదితరులు, లింగారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ ప్రవీణ్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ..

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదింటి ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక చేయూతనందించే బృహత్తర పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. వేలాది మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకాల ద్వారా ఒక లక్షా నూటపదహారు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదింటి ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక చేయూత నందిస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగయ్య, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, సుదర్శన్ గౌడ్, బాలరాజ్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, ముబారక్ అలీ ఖాన్, యాదగిరి యాదవ్, జంగారి రవి, జంగారి జంగయ్య, సోలిపూర్ అనిల్, నల్లముని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

# 50 మంది చిన్నారులకు సైకిళ్ల పంపిణీ చేసిన జగ్గారెడ్డి

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** సంగారెడ్డి పట్టణంలోని చిన్నారులకు కాంగ్రెస్ నాయకుడు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సోమవారం సైకిళ్లను పంపిణీ చేశారు. తన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 50 మంది చిన్నారులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో చిన్నారులు



ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో సైకిళ్లు తొక్కకుండా జాగ్రత్త పడాలని చెప్పారు. కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకున్న చిన్నారులకు విడతల వారీగా సైకిళ్ల పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 320 సైకిళ్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. మరో 600 సైకిళ్ల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు ఉపయోగపడేలా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జార్జ్, చిద్రుప్ప రఘు గౌడ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ బీరప్ప సమేత కారమతి కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** వెల్దండ పట్టణ కేంద్రంలోని శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ బీరప్ప సమేత కారమతి కళ్యాణ మహోత్సవానికి హాజరైన..ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వార్ల కళ్యాణంలో పాల్గొన్న అనంతరం.. స్వామి వారి దర్శనం చేసుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది,ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా ఐక్యంగా కలిసి నిర్వహించే ఇలాంటి కళ్యాణ మహోత్సవాలు, మన సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. భక్తి, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని



పేర్కొంటూ, ఆలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తానని హామీ ఇస్తూ,ఇంత గొప్ప కార్యక్రమానికి తనను ఆహ్వానించిన ఆలయ కమిటిసభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ,శ్రీ బీరప్ప స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సబ్యులు చిందం కృష్ణయ్య,తంబాల్ రామకృష్ణ, శ్రీశైలంలతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్,కొండల్ యాదవ్ స్థానిక నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు


## అమ్మవారి అనుగ్రహంతో గ్రామ ప్రజలకు మంచి జరగాలి

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

### ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియో జకవర్గం ఫరూక్ నగర్ మండలంలోని ఎల్లంపల్లి గ్రామంలో ఎల్లమ్మ,బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టాపన గ్రామానికి దిష్టి



తగలకుండా,చెడు శక్తులు ప్రవేశించకుండా రక్షణ కల్పిస్తుందని మనందరి నమ్మకమని ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో గ్రామ ప్రజలకు మంచి జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లంపల్లి సర్పంచ్ భవాని సుజాతమల్లేష్, మొగిలిగిద్ద సర్పంచ్ బుగ్గ క్రిష్ణ,మాహదేవ్ పూర్ సర్పంచ్ అనుషా రవీందర్ రెడ్డి,ఉప సర్పంచ్ మహేష్ యాదవ్,వార్డు సభ్యులు బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, శంకరయ్య గౌడ్,శివ, మల్లేష్,వేణు యాదవ్,ఆనంద్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఆటంకాలు కల్పించవద్దు

### షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్

### నిబంధనల విషయంలో భారీ ఊరట

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల నిబంధనల విషయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ భారి ఊరట కల్పించారు. షాద్ నగర్ ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ డిఈ సురేష్ ప్రభుత్వ సిబ్బంది అదేవిధంగా పార్టీకి సంబంధించిన ముఖ్య నాయకులతో కలిసి సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు.



ఇందిరమ్మ లబ్ధిదారుల విషయంలో నియోజకవర్గంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాలను వారితో ప్రత్యేకంగా చర్చించారు. కొన్ని నిబంధనల వల్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లించక క్రమంలో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆయా గ్రామాల్లో ఉమ్మడి కుటుంబాల్లో ఉన్న సమస్య కారణంగా లబ్ధిదారుడికి ఏర్పడిన సమస్య కారణంగా వాటిని



చర్చించి వాస్తవాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇల్లు లభించేలా చర్యలు తీసుకోవాలని ఊరట కల్పించారు. అదేవిధంగా లబ్ధిదారుల వద్ద వాహనాల విషయంలో కొంత విసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కొంతమంది వద్ద ఫోర్ వీలర్స్ టాక్సీ ప్లేట్ బ్రతుకుతెరువు నిమిత్తం ఉన్నాయని అయితే వాటికి సంబంధించి ప్రత్యయమునయ చర్యలు చేపట్టి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కల్పించకుండా చూడాలని వెంటనే సూచించారు. స్థల విషయంలో పైలట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసిన గ్రామాల్లో కొంత వెసులుబాటు కల్పిస్తూ బిల్లులు వారికి ఆగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యే ఆదేశాలను పాటిస్తామని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి బిల్లులు చెల్లించే విధంగా చర్యలు చేపడతామని డిఈ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగనూరు బస్వం, వైస్ చైర్మన్ అందేమోహన్, కాంగ్రెస్ సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, సుదర్శన్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్, రాయికల్ శ్రీనివాస్, నలమూని శ్రీధర్, దర్శన్, తదితరులు పాల్గొన్నారు..





# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### కలెక్టర్ కె హరిత

**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:** దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కె హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు యువరాజ్



మర్మట్ , ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమములో వచ్చే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

గత ప్రజావాణిలో అందిన దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దరఖాస్తు దారుల నుండి అర్జీలు స్వీకరించారు కౌటాల మండలం ముత్యంపేట్ గ్రామానికి చెందిన రౌతు మనీషా తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు దహెగాం మండలం బోర్లకుంటా గ్రామానికి చెందిన జుమ్మిడి శంకరమ్మ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు గురించి దరఖాస్తు సమర్పించారు జిల్లా కేంద్రాములోని బజార్ వాడికి చెందిన వేముల మంజుల తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి గురించి ధరఖాస్తు వాంకిడి మండలం వెల్గి గ్రామానికి చెందిన జుగ్నక బాదిరావు తనకు జీవనోపాధి కోసం ఆర్థిక చేయూత అందించగలరని దరఖాస్తు ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామానికి చెందిన లోహట్ పరాస్ తనకు ఉన్నత చదువుల కొరకు కుల ధృవీకరణ పత్రం జారీ చేయాలని దరఖాస్తు సమర్పించారు సిర్పూర్(టి) మండలం వేంపల్లి గ్రామానికి చెందిన కార్ సోర్పే అంజి తనకు కుల ధృవీకరణ పత్రం జారీ చేయాలని దరఖాస్తు సమర్పించారు. జిల్లా కేంద్రంలోని పైకాజి నగర్ కాలనీకి చెందిన పలువురు తమ కాలనీ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు

ఈ ప్రజావాణి కార్యక్రమములో జిల్లా అధికారులు, ఆర్జిదారులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY
మంగళవారం 12, మే 2026






# విద్యార్థినుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు కల్పిస్తాం

**- కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులకు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కె హరిత అన్నారు. సోమవారం రెబ్బెన మండలంలోని గంగాపూర్ గ్రామంలోని కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవలలో భాగంగా ఏర్పాటు




చేసిన అదనపు తరగతుల గదుల నిర్మాణనికి బాలికలకు ప్రత్యేక టాయిలెట్లు నిర్మాణం పనులను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మితో కలిసి కలెక్టర్ కె హరిత భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమములో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ ప్రధాన ధ్యేయ మన్నారు అందరికీ విద్యను అందించడం మే ప్రధాన కర్తవ్యమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యనుగుణంగా అదనపు తరగతీ గదుల నిర్మాణనికి చర్యలు తీసుకుంటూన్నమన్నారు . నీతి అయోగ్ ఆద్వర్యములో కేంద్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలలో బాలికల కొరకు ప్రత్యేక టాయిలెట్ గదుల నిర్మాణం చేపట్టడనికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సి ఎస్ ఆర్ , ఉపాధి హామీ, సర్వ శిక్ష అభియాన్ నిధులతో జిల్లాలోని ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాలలో సరైన స్థలం లేనిచోట ప్రి పాబ్రిక్ టాయిలెట్ గదులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కస్తూరి గాంధీ భాలిక విద్యాలయంలో విద్యార్థినిలకు వేసవి శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా క్రీడలు డ్రాయింగ్ చిత్రలేఖనం వంటి వాటిపై శిక్షణ ద్వారా మేలుకువలు సాధించవచ్చు అన్నారు. పదవ తరగతి, ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కోచింగ్ వసతులను కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదివి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మండలంలోని తుంగేడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రి పాబ్రిక్ టాయిలెట్ గదిని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ తో ఎన్నికైనతరం గ్రామంలో ఏం పనులు చేపట్టారని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రములో సర్పంచులు పిఏసిఎస్ అధ్యక్షులు కర్నాథం సంజీవ్ తాసిల్దార్ సూర్యప్రకాష్ ఎంపీడీవో శంకరమ్మ ఉపాధ్యక్షులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీక

**రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు కాయితి ఆశాదీప్ రెడ్డి**

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:**

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు కాయితి ఆశాదీప్ రెడ్డి.ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకలని కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు.కల్వకుర్తి మండలం,తాండ్ర గ్రామంలో లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు హన్మంత్ శ్రీశైలం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి కాయితి ఆశాదీప్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ఇల్లు గృహప్రవేశాన్ని ప్రారంభించారు. అనంతరం గృహ నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ,పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం లోనే తీరుతుందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం అవుతుందని తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం

**ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చివేముల మండలం మొగ్గయ్య గూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ ధరావత్ కృష్ణ,ఉప సర్పంచ్ బానోతు రాజు, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినంద నీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులకు పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.ప్రజా ప్రభుత్వంలో పేదలకు సన్న బియ్యంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి వారి సంక్షేమానికి పాటుపడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు.అలాగే లంబాడీలను నాడు ప్రధాని ఇందిరాగాంధీ ఎస్టీలుగా గుర్తించిందని దాంతో నేడు ఎస్టీలు ఎంతోమంది బ్యాంకుల్లో ఉన్నత ఉద్యోగాల్లో స్థిర పడ్డారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి తండా అభివృద్ధి చెందుతుందని దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నియోజకవర్గంలో ప్రధానంగా తండాల్లో 3500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు.పాత కొత్త తేడా లేకుండా ప్రతి ఒక్కరు కలసికట్టుగా పనిచేసే గ్రామాల అభివృద్ధికి పాటు పడాలన్నారు. తమ గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మొగ్గయ్యగూడెం గ్రామస్తులకు తగిన సహాయ సహకారాలు అందిస్తాన న్నారు. బి.చందుపట్ల గ్రామంలో సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డితో పాటు చివ్వేంల మండలంలో ధరావత్ వీరన్న నాయకత్వం పార్టీ ఎంతో బలంగా ఉందని అన్నారు.సూర్యాపేట నియోజకవర్గంలో ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే సుస్థిరంగా ఉందని మిగతా పార్టీలు ఖాళీ అయ్యాయని అన్నారు.అందరూ కలసికట్టుగా ఉండి పార్టీ పటిష్టతకు పాటు పడాలని, రానున్న మండల కమిటీల్లో సీనియర్ నాయకులకు సమచిత స్థానం కల్పిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, ఉదయశ్రీ, చంద్రశేఖర్ రెడ్డి,మహేష్,మహేందర్ రాజు,అఖిల్, మల్సూర్,సాయి,మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుంది..

ఇల్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని,అర్హులైన ప్రతీ ఒక్కరికి దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి భరోసా ఇచ్చారు.సోమవారం సూర్యాపేట మండలంలోని రామ్లు తండా గ్రామంలో లబ్ధిదారులు వాంకుడొతు సంధ్య సంతోష్ ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని చెప్పి పదేళ్లు ఊరించిన గత ప్రభుత్వం ఒక్కరికైనా పక్కా ఇల్లు ఇవ్వలేదని మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు.ప్రతీ ఏడాది నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల చొప్పున మంజూరు చేసి ప్రతి పేదోడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోందని,పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు.పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడొతు హాథిరామ్,ఉప సర్పంచ్ జాతోట్ శంకర్,గ్రామ కాంగ్రెస్ నాయకులు వాంకుడొతు కిట్టు,జాటోత్ జామ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి,చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్,జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి,నాగుల వాసు, చిలుముల సునీల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం,కేసారం గ్రామ సర్పంచ్ రేఖ రమణ సతీష్,గుంజలూరు గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు, పులి తండ సర్పంచ్ ధారవత్ రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగు నాయక్, నారాయణ ప్రవీణ్ రెడ్డి,పడిదల రవి,బొప్పాని లలిత్ కుమార్,బొల్లెద్దు వినయ్,వికాస్ తదితరులు పాల్గొన్నారు.